బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి): రాంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి: ధర్మారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి


దుబ్బాక: దుబ్బాక మండలం అప్పనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట): వంగపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ వైస్‌చైర్మన్ జీవన్‌రెడ్డి

గజ్వేల్: అహ్మదీపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

రాయపోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రజిత, ఆర్డీవో రామ్మూర్తి


కొమురవెల్లి: గౌరాయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో వెంకట్రామమ్మ

జగదేవపూర్: చాట్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

దుబ్బాక,అక్టోబర్14: బీఆర్ఎస్ సర్కారులోనే రైతులకు న్యాయం జరిగిందని, కేసీఆర్ ప్రత్యేక చొరవతో దుబ్బాక నియోజకవర్గ రైతులకు సాగునీటి కష్టాలు తీరాయని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం దుబ్బాక మండలం అప్పనపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కిందన్నారు. కేసీఆర్ ప్రత్యేక చొరవతో నిర్మించిన మల్లన్న సాగర్ దుబ్బాక నియోజకవర్గానికి వరప్రదాయినిగా మారిందని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాశ్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కరాశర్మ, ఐకేపీ ఏపీఎం కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, రవీందర్‌రెడ్డి, కిషన్ రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, పోశాద్రి, యాదగిరి పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించం

తొగుట, అక్టోబర్ 14 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేదిలేదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తొగుటలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్‌తో రైతులకు సంవృద్ధిగా పంటలు

మిరుదొడ్డి, అక్టోబర్ 14 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మల్లన్న సాగర్‌తో గ్రామాల్లో భూగర్భ జలాలు వృద్ధి చెంది రైతులకు పుష్కలంగా పంటలు పండుతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ వీరేశ్, ఏపీఎం దాకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు మైసయ్య, ఎల్లారెడ్డి, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

గజ్వేల్, అక్టోబర్ 14: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అహ్మదీపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, ఏవో నాగరాజు, ఏపీఎం దుర్గాప్రసాద్, నాయకుడు శివారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వంగపల్లిలో..

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్14: మద్దూరు మండలం వంగపల్లిలో స్వర్ణాంధ్ర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో బూరెల రామకృష్ణ, ఏపీఎం బాబురావు, ఏఈవో కల్పన, సీసీ నర్సయ్య, సీఏ ఆంజనేయులు, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు అండాలు, కాంగ్రెస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జోగుల సారయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

హుస్నాబాద్, అక్టోబర్ 14: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభిస్తున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్ అన్నారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఆర్డీవో రామ్మూర్తితో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు వల్లపు రాజు, స్వర్ణలత, అయిలేని శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, బీఎస్పీ నాయకుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో ..

హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట అక్టోబర్ 14: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్), అక్కన్నపేట మండలం అంతకపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం తనూజతో కలిసి హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి ప్రారంభించారు. తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, అనంతరెడ్డి, ఎంపీడీవో జయరామ్, ఏవో నాగరాజు, ఏపీఎం జీ శ్రీనివాస్‌గౌడ్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

బెజ్జంకి, అక్టోబర్ 14: బెజ్జంకి, తోటపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. పెరుకబండలో మహిళా సంఘం సభ్యురాలు చిలుముల లక్ష్మి మినీ రైస్‌మిల్లు, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నూతన బోర్‌వెల్, ఇతర అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. సింగిల్ విండో చైర్మన్ శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, సీఈవో శ్రీనివాస్, ఏపీఎం నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్,అక్టోబర్ 14 : రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,డీపీఎం మధుసూదన్,తహసీల్దార్ దివ్య,ఎంపీడీవో బాలయ్య,మాజీ జడ్పీటీసీ యాదగిరి,ఏపీఎం కిషన్,సీసీలు పాల్గొన్నారు.

గౌరాయపల్లిలో...

కొమురవెల్లి, అక్టోబర్ 14 : మండలంలోని గౌరాయపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయాధికారి వెంకట్రామమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీ పద్మ, సీఏ యాదగిరి, మహిళ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

చాట్లపల్లిలో....

జగదేవపూర్, అక్టోబర్ 14: మండలంలోని చాట్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. కొండపోచమ్మ మాజీ చైర్మన్ హనుమంతరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఏపీఎం కిరణ్‌కుమార్, ఎంపీవో ఖాజామోహినొద్దీన్, ఏవో వసంతరావు, నాయకులు నర్సింహులు, రాజు, జనార్దన్ రెడ్డి, భిక్షపతి, ఏఈవో కృష్ణమూర్తి, సెక్రటరీ సాయి పాల్గొన్నారు.

రాంపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో ..

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 14 : కొండపాక మండలం రాంపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్టీవో జయదేవ్‌తో కలిసి అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో, ఏపీఎం పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్, అక్టోబర్ 14: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును సోమవారం మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి, బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ కలిసి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మురుగు కాల్వలో పడి మత్స్యకారుడి మృతి

దుబ్బాక,అక్టోబర్14: మురుగు కాల్వలో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన దుబ్బాక పట్టణంలో నెలకొన్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటకు చెందిన పూస శంకరయ్య(52) కులవృత్తి చేపల వేటతో పాటు కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం దుబ్బాక పట్టణంలోని దుంపపల్లి రోడ్డులో ఉన్న పెద్ద మురుగు కాల్వలో ఓ వ్యక్తి మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడి మృతి చెందవచ్చని పోలీసులు అభిప్రాయపడ్డారు. కాల్వ పక్కన ఉన్న సైకిల్‌తో పాటు మృతుడు వేసుకున్న దుస్తుల ఆధారంగా లచ్చపేటకు చెందిన మత్స్యకారుడు పూస శంకరయ్యగా గుర్తించారు. మృతుడికి భార్య , ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు.

సమయపాలన పాటించాలి

సిద్దిపేట, అక్టోబర్14: సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని వైద్యారోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి ఆనంద్ అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న బస్తీదవాఖాన, వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. వెల్‌నెస్ సెంటర్‌లో ఉన్న రికార్డులు, మందులను పరిశీలించారు. నెలవారీగా వెల్‌నెస్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న ఉద్యోగులు,జర్నలిస్టులు, పెన్షనర్ల వివరా లను అడిగి తెలుసుకున్నారు. వెల్‌నెస్ సెంటర్ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పాదయాత్ర

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 14 : ఎస్సీ, ఎస్టీలను విభజించి కేంద్రం అణగారిన కులాలకు అన్యాయం చేస్తున్నదని మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు అన్నారు. సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి 10 జిల్లాల్లోని 43 నియోజకవర్గాల్లో మాలల హక్కుల సాధన, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. జిల్లా కో-కన్వీనర్ దార స్వామి, నాయకులు సుమన్, రమేశ్, లక్ష్మణ్, పరశురాములు, రాజు, నగేశ్, పుట్టయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

సిద్దిపేట, అక్టోబర్14: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకటి నవీన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు పయ్యావుల శ్యామ్ యాదవ్,రమేశ్, గుజ్జరాజు భానుచందర్‌గౌడ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు సాయి గౌడ్, కమల్, గొల్లపల్లి రాజశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల: గుర్జకుంటలో జెండావిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, అక్టోబర్ 14 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో కోరారు.మండలంలోని గుర్జకుంటలో సోమవారం సీపీఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కార్యదర్శిగా శనిగరం కిష్టయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా శనిగరం శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో కాశెట్టి ఆంజనేయులు, గొర్రె శ్రీనివాస్, శెట్టె కనకయ్య, ఎల్లయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్‌లో...

కొమురవెల్లి, అక్టోబర్ 14 : పోరాటం ద్వారా మాత్రమే పేదల బతుకులు మారుతాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్ అన్నారు. సోమవారం మండలంలోని లెనిన్‌నగర్‌లో గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి బాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శశిధర్ మాట్లాడారు. ధనవంతులు మరింత ధనవంతులుగా మారితే పేదలు మాత్రం మరింత పేదరికంలోకి వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, నాయకులు బి.కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, మంజుల, రాజు పాల్గొన్నారు.

సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

చేర్యాల, అక్టోబర్ 14 : పౌరహక్కుల నేత, విప్లవ మేధావి, ప్రొఫెసర్ జీఎన్.సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబాను మోడీ ప్రభుత్వం ఏడేండ్లకు పైగా మహారాష్ట్ర జైలులో ఉంచిందన్నారు.90శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాకు కనీసం వైద్యసదుపాయాలు కల్పించకుండా మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. నాయకులు భూమయ్య, గూడెపు సుదర్శన్, సురేందర్, మహేశ్, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

సిద్దిపేటటౌన్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 14 : అపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సిద్దిపేట శుభోదయ విద్యాలయం వేదికైంది. 2000-01లో టెన్త్ వరకు చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు ఎజాజ్ అహ్మద్, దేశపతి శ్రీనివాస్ శర్మ,బాపురెడ్డి,చరణ్,దుర్గయ్య,విధుమౌళి, పద్మయ్య, విద్యార్థులు శివ,రంజిత్, ఎల్లోహర్, చందు, మధు, ప్రసన్న, వినయ్, అర్చ న, చందన, స్వాతి, కల్పన,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

తొగుట, అక్టోబర్ 14: మండలంలోని ఎల్లారెడ్డిపేటలో సోమవారం 2006-2007 బ్యాచ్ చెందిన ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.


తొగుట: ఎల్లారెడ్డిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

'మల్లన్న'ను దర్శించుకున్న ఎమ్మెల్యే అరికెపూడి

ఎమ్మెల్యే గాంధీకి మల్లన్న ఫొటోను అందజేస్తున్న ఆలయ అర్చకులు

చేర్యాల, అక్టోబర్ 14 : కొమురవెల్లి మల్లికార్జునస్వామిని సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దర్శించుకున్నారు.మల్లన్న ఆలయానికి వచ్చిన పీఏసీ చైర్మన్ గాంధీని ఆలయవర్గాలు స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయవర్గాలు ఎమ్మెల్యేకు స్వామివారి జ్ఞాపికతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, కాంగ్రెస్ కొమురవెల్లి అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఏజెంట్ల ధర్నా

హుస్నాబాద్ ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏజెంట్లు

హుస్నాబాద్, అక్టోబర్ 14: డిమాండ్ల సాధన కోసం హుస్నాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట సోమవారం ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. సుమారు గంటపాటు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజెంట్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసీ యాజమాన్యం, ఐఆర్‌డీఏ కలిసి ఇటీవల విడుదల చేసిన జీవోల్లో పాలసీదారుల బోనస్ రేటు తగ్గించి ప్రీమి యం రేటు పెంచాయని ఆరోపించారు. ఐఆర్‌డీఏ విధించిన కొత్త నిబంధనల వల్ల పాలసీదారులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 14లక్షల ఏజెంట్ల సంక్షేమాన్ని సైతం ఐఆర్‌డీఏ, యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ఏజెంట్ల శ్రమతో నడుస్తున్న ఎల్ఐసీ సంస్థను నిర్వీర్యం చేసేందుకే కొత్త నిబంధనలు తెస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఐఆర్‌డీఏ స్పందించి పాలసీ దారుల బోనస్ రేటు పెంచాలని, పెంచిన ప్రీమియాన్ని తగ్గించాలని, ఏజెంట్ల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బ్రాంచి లియాఫీ అధ్యక్షుడు పోల్సాని బాపురావు, కార్యదర్శి వేముల వీరస్వామి, కోశాధికారి కొమురవెల్లి, డివిజన్ నాయకులు గట్టు రాములు, పత్తెం రమేశ్, జాగిరి రాజు, బాషవేని రాజయ్య, టి రాజారామ్, అక్కు ప్రభాకర్, బియాఫ్‌బాని, కె దామోదర్ పాల్గొన్నారు

బెక్కల్‌కు చెందిన వ్యక్తి అదృశ్యం

యాదయ్య(ఫైల్)

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్14: ధూళిమిట్ట మండలం బెక్కల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గీతకార్మికుడు బైరగోని యాదయ్య ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. కూటిగల్ వైన్స్ ఎదుట యాదయ్య బైక్ పార్క్ చేసి ఉంది. యాదయ్య అచూకీ కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా కనిపించకపోవడంతో అతడి భార్య లక్ష్మి సోమవారం మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీపీని కలిసిన సీఐ

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 14 : సిద్దిపేట వన్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వాసుదేవరావు సోమవారం సీపీ అనురాధను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 14 : మర్పడగ విజయదుర్గామాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మర్పడగ క్షేత్ర నిర్వాహకుడు డాక్టర్ చెప్పెల హరినాథ్‌శర్మ సోమవారం పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి పద్మ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 14 : కొండపాక మండలంలోని వెలికట్టకు చెందిన ఎర్రబోయిన నర్సింహులు, కిమ్మ సారం జ్యోతి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందారు. బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ కొండపాక మండలాధ్యక్షుడు వాసరి లింగరావు అందజేశారు. పెరుగు తిరుపతి, సిద్దులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మిరుదొడ్డి: రుద్రారంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

వెంకట్రావుపేటలో మల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జీడిపల్లి రాంరెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 14 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారంలో ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త మిద్దె అశోక్ తల్లి బాలమణి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి సోమవారం మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు యాదవ్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

తొగుట, అక్టోబర్ 14 : తొగుట మండలం వెంకట్రావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్త అర్జున్ తండ్రి మల్లయ్య (80) మృతి చెందాడు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వైభవంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవం

చేర్యాలలో అమ్మవారిని ఊరేగిస్తున్న దేవీస్నేహ యూత్ సభ్యులు

చేర్యాల, అక్టోబర్ 14 : చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ముగియడంతో నిర్వాహకులు అమ్మవారి నిమజ్జనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని దేవీ స్నేహయూత్ ఆధ్వర్యంలో 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక వాహనాన్ని అలంకరించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు ఊరేగింపు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో శోభాయాత్రను భక్తుల కోలాటాల నడుమ, దేవీ నామస్మరణలతో కొనసాగించి అనంతరం పట్టణంలోని కుడి చెరువులో నిమజ్జనం చేశారు.

'ప్రజావాణి' గొప్ప కార్యక్రమం

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 14:ప్రజావాణి గొప్ప కార్యక్రమమని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు ప్రత్యేక చొరవ చూపి సత్వరమే పరిష్కరించాలన్నారు. భూ సంబంధిత, ఇండ్లు, ఆసరా పింఛన్లపై వచ్చిన 29 దరఖాస్తులు స్వీకరించారు. డీఆర్వో లక్ష్మీకిరణ్, డీఆర్డీవో జయదేవ్‌ఆర్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

ఆశ వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి ఉద్యోగభద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, కార్యకర్తలు,ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, ఆశలు పాల్గొన్నారు.

కుంటలో మునిగి వ్యక్తిమృతి

వర్గల్,అక్టోబర్14: కుంటలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్గల్ మండలం తున్కిమక్తాలలో చోటుచేసుకున్నది. గౌరారం ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుండు రాములు (55) ఆదివారం ఓ వ్యక్తి దశదిన కర్మ సందర్భంగా గ్రామ సమీపంలోని అంసోనికుంటలోకి స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలోనే మునిగిపోయాడు. రాములు కుంటలో పడింది ఎవరూ గమనించలేదు. సోమవారం మృతదేహం బయటపడింది. మృతుడి కుమారుడు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆలయంలో చోరీకి యత్నం

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్14: ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలోని దుర్గమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. ఇద్దరు ఆలయ ద్వారానికి ఉన్న తాళాన్ని పగులగొట్టేందుకు యత్నించి విఫలమయ్యారు.ముఖాలు కనిపించకుండా ముసుగులు ధరించారు. చోరీకి యత్నించిన దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాలో నమోదయ్యాయి. కొన్ని నెలల క్రితమే ఆలయంలో చోరీ జరగగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.